క్లుప్తంగా

కేసీఆర్ మళ్లీ సీఎం కావాలన్నది ప్రజల ఆకాంక్ష

యాదగిరిగుట్ట: కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి కావాలని ప్రజల ఆకాంక్ష అని డీసీసీబీ మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి అన్నారు. యాదగిరిగుట్టలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కాలయాపన చేస్తున్నారన్నారు. ఏడాది కాలం లోనే కాంగ్రెస్‌ను మార్చేందుకు ప్రజలంతా సిద్ధమయ్యారన్నారు. రేవంత్‌రెడ్డి సర్కార్‌కు స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించేందుకు సైతం భయం పట్టుకుందన్నారు. సమావేశం లో రాష్ట్ర నాయకులు కల్లూరి రాంచంద్రారెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ గడ్డమీది రవీందర్‌గౌడ్, పట్టణ సెక్రటరీ జనరల్ పాపట్ల నరహరి, గుండ్లపల్లి వెంకటేష్‌గౌడ్, మాటూరి బాలయ్యగౌడ్, గంజి సూర్యనారాయణ పాల్గొన్నారు.

ఉపాధి పనులపై ప్రజా వేదిక

సంస్థాన్ నారాయణపురం: ఉపాధి హామీ పథకంలో చేపట్టిన పనులపై 15వ విడత సామాజిక తనిఖీ ప్రజావేదికను సోమవారం ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించారు. వివిధ పనులు చేసిన తప్పిదాలపై ఉపాధి సిబ్బంది నుంచి రూ.90,217 రికవరీకి ఆదేశించారు. సమావేశంలో డీఆర్‌డీఓ నాగిరెడ్డి అసిస్టెంట్ విజిలెన్స్ అధికారి ఉపేందర్‌రెడ్డి, ఎస్ ఆర్పీ స్వామి, ఎంపీడీఓ ప్రమోద్‌కుమార్, ఎంపీఓ నర్సింహరావు, ఏపీఓ ప్రశాంతి ఉన్నారు.

క్రీడలతో మానసిక ఉల్లాసం

మోత్కూరు : క్రీడలతో మానసిక ఉల్లాసం, ఆరోగ్యం లభిస్తుందని ఎస్ఐ డి.నాగరాజు, ఎంఈఓ టి.గోపాల్‌రెడ్డి అన్నారు. మోత్కూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో నిర్వహిస్తున్న షటిల్ టోర్నమెంట్ ను సోమవారం వారు ప్రారంభించారు కార్యక్రమంలో వెలిమినేటి జహంగీర్, మద్ది సోమేశ్వర్, రామచంద్రు, నరసింహ, కె.వెంకటేశ్వర్లు, లింగస్వామి, అనిల్‌కుమార్, సోమయ్య పాల్గొన్నారు.

పెళ్లి ఇంట్లో బంగారం చోరీ

రామన్నపేట: పెళ్లి ఇంట్లో గుర్తుతెలియని వ్యక్తులు చొరబడి బంగారం చోరీ చేశారు. ఈ ఘటన రామన్నపేట మండల కేంద్రంలోని ఎంప్లాయీస్ కాలనీలో ఆదివారం అర్ధరాత్రి జరిగింది. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం.. ఎంప్లాయీస్ కాలనీలో నివాసముంటున్న టి.శ్రీనివాస్ స్థానిక విద్యుత్ కార్యాలయంలో పనిచేస్తున్నాడు. శనివారం అతడి కుమార్తె వివాహం జరిగింది. ఆదివారం సాయంత్రం తిరుమలగిరిలో వరుడి ఇంటి వద్ద జరిగిన రిసెప్షన్‌కు బంధువులతో కలసి శ్రీనివాస్ కుటుంబ సభ్యులు వెళ్లారు. అర్ధరాత్రి ఇంటి వచ్చేసరికి తలుపు తెరిచి ఉండడంతో లోపలికి వెళ్లి చూడగా.. వస్తువులన్నీ చిందర వందరగా పడి ఉన్నాయి. బీరువా తాళం దొరక్కపోవడంతో గుర్తుతెలియని వ్యక్తులు బంధువుల బ్యాగులోని రూ.10వేల నగదు ఎత్తుకెళ్లారు. అదే ఇంట్లో పైన అద్దెకుంటున్న చెన్నకేశవ దంపతులు ఊరికి వెళ్లారు. వారి బీరువాను తెరిచి మూడు తులాల బంగారు ఆభరణాలు, ఇరవై తులాల వెండిని ఎత్తుకెళ్లారు. అదేవిధంగా పక్క ఇంటి తాళాలు పగులగొట్టే ప్రయత్నం చేశారు. బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. క్లూస్ టీం, డాగ్‌స్క్వాడ్‌ను పిలిపించి ఆధారాలు సేకరించారు.

అక్రమంగా తరలిస్తున్న గోవుల పట్టివేత

చౌటుప్పల్ రూరల్: అక్రమంగా గోవులను చౌటుప్పల్ పంతంగి టోల్‌ప్లాజా వద్ద పోలీసులు పట్టుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సూర్యాపేట జిల్లా కోదాడ మండలం గుడిబండ గ్రామానికి చెందిన కాలే గోపి కోదాడ సంతలో ఆవులను కొనుగోలు చేసి హైదరాబాద్‌కు ఆటోలో తరలిస్తున్న గోవులను పట్టుకున్నట్లు ఎస్ఐ కె.యాదగిరి తెలిపారు. ఆవులను తరలిస్తున్న గోపిపై కేసు నమోదు చేసి ఆవులను జి యాగూడలోని గోశాలకు తరలించినట్లు తెలిపారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

భువనగిరి: భువనగిరి, బీబీనగర్ మండలంలోని పలు గ్రామాల్లో మంగళవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ శాఖ పట్టణ ఏఈ సాయికృష్ణ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఎమ్మెల్సీగా సర్వోత్తమ్ రెడ్డిని గెలిపించాలని ప్రచారం

మోత్కూరు : ఉమ్మడి నల్లగొండ- ఖమ్మం - వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ బలపరిచిన అభ్యర్థి పులి సర్వోత్తమ్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ సోమవారం ఆ పార్టీ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కౌన్సిల్ మెంబర్ ఎడ్ల రాము, సజ్జనం మనోహర్, రమణ, సత్యనారాయణ, బీసు మధు పాల్గొన్నారు.

రాజాపేట : ఉమ్మడి నల్లగొండ - ఖమ్మం- వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా బీజేపీ బలపరిచిన అభ్యర్థి పులి సర్వోత్తమ్ రెడ్డిని గెలిపించాలని కోరుతూ సోమవారం బీజేపీ మండల అధ్యక్షుడు మేకల రమేష్ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఊట్కూరి అశోక్ గౌడ్, కస్తూరి మధురిచంద్ర బూరుగు మౌనిక, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ ఫలితాలు సాధించాలి

భూదాన్‌పోచంపల్లి : విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని ఉత్తమ ఫలితాలను సాధించాలని గురుకులాల కార్యదర్శి బి. సైదులు అన్నారు. సోమవారం మండలంలోని దేశ్‌ముఖిలోని మలక్‌పేట, కార్వాన్ మహాత్మాగాంధీ జ్యోతి బాపూలే బీసీ గురుకుల పాఠశాల వార్షికోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ నాగభూషణం, ఏటీపీ శ్వేత, డీడబ్ల్యు లక్ష్మి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నిరుపయోగంగా నీటితొట్లు

- నీటితొట్ల నిర్వహణను పట్టించుకోని అధికారులు
- దాహార్తితో అల్లాడుతున్న పశువులు, జీవాలు
- పలు గ్రామాల్లో శిథిలావస్థకు చేరిన వైనం



జనగాంలో నిరుపయోగంగా ఉన్న నీటితొట్టి

సంస్థాన్ నారాయణపురం: వేసవి కాలంలో పశువులు, మేకలు, గొర్రెల దాహార్తిని తీర్చడానికి లక్షల రూపాయల వ్యయంతో గ్రామాల్లో నిర్మించిన నీటి తొట్లు నిర్వహణ లేకపోవడంతో నిరుపయోగంగా మారాయి. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా గతంలో మండలవ్యాప్తంగా ఉన్న గ్రామ పంచాయతీల్లో ఒక్కో గ్రామానికి రెండు, మూడు నీటి తొట్ల చొప్పున సుమారు 200ల నీటితొట్లను నిర్మించారు. ఒక్కో నీటి తొట్టిని 24వేల రూపాయల వ్యయంతో నిర్మించారు. నీటితొట్లలో నిత్యం నీరు నిం పాల్సి ఉన్నా ఎవరూ పట్టించుకోవడం లేదు. దీంతో మండలంలోని రెండు, మూడు గ్రామాల్లో మినహా మిగిలిన గ్రామాల్లో శిథిలావస్థకు చేరుకున్నాయి. కొన్ని తొట్లలో పిచ్చి మొక్కలు మొలిచాయి. నీటితొట్లలో నీరు నింపకపోవడంతో తొట్లు పూర్తిగా ధ్వంసమయ్యాయి. చెరువుల్లో నీరు లేక, తొట్లలో నీరు లభించక మూగ జీవాలు దప్పికతో అలమటిస్తున్నాయని పలువురు వాపోతున్నారు. వేసవికాలం సమీపించినందున ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి నీటి తొట్లను అందుబాటులోకి తీసుకొచ్చి పశువులు, జీవాలకు నీటి కొరత లేకుండా చూడాలని స్థానికులు కోరుతున్నారు.



ఆరెగూడెంలో ధ్వంసమైన నీటితొట్టి

చేతులెత్తేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

- ఎంపీ ఈటల రాజేందర్

చౌటుప్పల్ : రాష్ట్రంలో పాలన చేతగాక కాంగ్రెస్ ప్రభుత్వం చేతులెత్తేసిందని బీజేపీ జాతీయ కార్యవర్గసభ్యుడు, ఎంపీ ఈటల రాజేందర్ విమర్శించారు. ఆచరణకు సాధ్యంకాని హామీలిచ్చి అమలు చేయడంలో విఫలమైందన్నారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం చౌటుప్పల్‌కు వచ్చారు. బస్టాండ్ వద్ద ఆయనకు పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. అక్కడి నుండి మాతృశ్రీ డిగ్రీ కళాశాలకు వెళ్లి అధ్యాపకులతో సమావేశం అయ్యారు. బీజేపీ అభ్యర్థి పులి సర్వోత్తమ్‌రెడ్డికి ప్రథమ ప్రాధాన్యత ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ.. గతంలో రాష్ట్రాన్ని పాలించిన బీఆర్ఎస్ ప్రజలను దగా చేసిందని, కాంగ్రెస్‌కు అవకాశం ఇస్తే పాలన చేతగాక చేతులు ముడుచుకుందని ఎద్దేవా చేశారు. ఉద్యోగులకు నెల నాడు జీతాలు ఇవ్వలేని దుస్థితికి రాష్ట్ర పరిస్థితిని తీసుకువచ్చారని ధ్వజమెత్తారు. అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందుల్లో ఉంటే కాంగ్రెస్ పాలకులు మొద్దునిద్రలో ఉన్నారని విమర్శించారు. తెలంగాణలో రాబోయేది బీజేపీ ప్రభుత్వమేనన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నల్లగొండ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్‌రెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యుడు దోనూరి వీరారెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ దూడల భిక్షంగౌడ్, మండల అధ్యక్షుడు కైరంకొండ అశోక్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కంచర్ల గోవర్ధన్‌రెడ్డి, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ పోలోజు శ్రీధర్‌బాబు, నాయకులు గుజ్జుల సురేందర్‌రెడ్డి, లచ్చిరెడ్డి, చినుకని మల్లేష్, మునగాల తిరుపతిరెడ్డి, శాగ చంద్రశేఖర్‌రెడ్డి, రిక్కల సుధాకర్‌రెడ్డి, బాతరాజు సత్యం, పాలకూర్ల జంగయ్య, ఊడుగు యాదయ్య, కట్ట కృష్ణ, పక్కీరు శ్రీనివాస్‌రెడ్డి, నల్ల అంజయ్య, కడవేరు పాండు, ఉష్కాగుల నాగరాజు, రాధారపు సత్తయ్య, లగ్గోని పాండు, సప్పిడి లింగారెడ్డి, పోలోజు భాస్కర్‌చారి, తదితరులు పాల్గొన్నారు.



మాతృశ్రీ డిగ్రీ కళాశాలలో ఓటు అభ్యర్థిస్తున్న ఎంపీ ఈటల రాజేందర్

గర్భిణులు పౌష్టికాహారాన్ని తీసుకోవాలి



భువనగిరి : న్యూట్రిషన్ కిట్ అందజేస్తున్న డీఈఓ సత్యనారాయణ



యాదగిరిగుట్ట రూరల్ : గర్భిణికి న్యూట్రిషన్ కిట్ అందజేస్తున్న వైద్యాధికారి విలియం కేరి

భువనగిరి : ప్రభుత్వ ఆస్పత్రుల్లో కాన్పులు పెంచే లక్ష్యంతో నిర్వహిస్తున్న అమ్మకు భరోసా కార్యక్రమాన్ని సోమవారం పట్టణంలోని అర్బన్‌కాలనీలో నిర్వహించారు. కాలనీలోని గర్భిణి సల్లోజు దివ్య ఇంటికి డీఈఓ సత్యనారాయణ వెళ్లి తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వ్యాయామాల గురించి వివరించారు. ప్రభుత్వ ఆస్పత్రిల్లోనే ప్రసవం చేయించుకోవాలన్నారు. అనంతరం న్యూట్రిషన్ కిట్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఎం ధనలక్ష్మి, ఆశవర్కర్ జమున, ఏఎస్ఓ నరహరి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆస్పత్రుల్లోనే నాణ్యమైన వైద్యం

బొమ్మలరామారం : ప్రభుత్వ ఆస్పత్రుల్లోనే నాణ్యమైన వైద్యం అందుతుందని జెడ్పీ సీఈఓ శోభారాణి అన్నారు. అమ్మకు భరోసా కార్యక్రమంలో భాగంగా మండలంలోని యావపూర్, తూంకుంట గ్రామాల్లోని గర్భిణుల ఇళ్లకు వెళ్లి ప్రభుత్వ ఆసుపత్రిలో వారికి అందుతున్న వైద్య సేవలపై అవగాహన కల్పించారు. అనంతరం న్యూట్రిషన్ కిట్ అందజేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ రాజా త్రివిక్రమ్, ఎంపీఓ శ్రీ మాళిని ఉన్నారు.

చౌటుప్పల్ : గర్భిణులకు ప్రభుత్వాస్పత్రుల్లోనే మెరుగైన వైద్యసేవలు అందుతాయని ఆర్డీఓ వి.శేఖర్ రెడ్డి, జిల్లా ఉపవైద్యాధికారి డాక్టర్ యశోద అన్నారు. మండలంలో సోమవారం అమ్మకు భరోసా కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల వైద్యాధికారి చింతకింది కాటంరాజు ఆధ్వర్యంలో హై రిస్క్ గర్భిణుల ఇళ్లకు వెళ్లి వారి యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. న్యూట్రీషియన్ కిట్లను అందజేశారు. ఆ యా కార్యక్రమాల్లో తహసీల్దార్ హరికృష్ణ, మున్సిపల్ కమిషనర్ కె.నర్సింహారెడ్డి, ఎంపీడీఓ సందీప్‌కుమార్, సూపర్‌వైజర్లు శోభారాణి, సూర్యకళ, సువర్ణ, వైద్యులు పాల్గొన్నారు.

చౌటుప్పల్ రూరల్: మండలంలోని పలు గ్రామాల్లో అమ్మకు భరోసా కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో చౌటుప్పల్ ఆర్డీఓ వి.శేఖర్‌రెడ్డి, డిప్యూటీ డీఎంహెచ్ఓ యశోధ, తహసీల్దార్ హరికృష్ణ, ఎంపీడీఓ సందీప్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు శోభారాణి, సూర్యకళ పాల్గొన్నారు.

వలిగొండ : మండలవ్యాప్తంగా సోమవారం అమ్మ భరోసా కార్యక్రమాన్ని నిర్వహించారు. టేకుల సోమారంలో గర్భిణి వాణి ఇంటికి తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి వెళ్లి న్యూట్రిషన్ కిట్ అందజేశారు. ఈ కార్యక్రమంలోహెల్త్ ఇన్‌స్పెక్టర్ సుఖన్యారెడ్డి, వసంత, అంగన్వాడీ టీచర్ దుర్గ పాల్గొన్నారు.

రామన్నపేట : ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే కాన్పు చేయించుకోవాలి తహసీల్దార్ సి.లాల్‌బహదూర్, ఎంపీడీఓ బి.యాకుబ్‌నాయక్ అన్నారు. సోమవారం అమ్మకు భరోసా కార్యక్రమాన్ని నిర్వహించారు. గర్భిణులకు మందులు, న్యూట్రిషన్ కిట్లు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీఓ రవూఫ్‌అలీ, వైద్యాధికారి అశ్వినికుమార్, వైద్యులు కల్యాణి, శివసాయి, చందస్వి, శ్రీకాంత్ పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట రూరల్: గర్భిణులు ప్రభుత్వ ఆస్పత్రిలోనే ప్రసవం చేయించుకోవాలని మండల వైద్యాధికారి డాక్టర్ విలియం కేరీ అన్నారు. అమ్మకు భరోసా కార్యక్రమంలో భాగంగా సోమవారం మండలంలోని వంగపల్లి గ్రామంలోని గర్భిణుల ఇంటికి వెళ్లి కలిశారు. కార్యక్రమంలో ఆశ వర్కర్ మంజుల, అంగన్‌వాడీ టీచర్ సునంద పాల్గొన్నారు.

అడ్డగూడూరు : మండలంలోని అంజిపేట గ్రామంలో సోమవారం అమ్మకు భరోసా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంపీడీఓ శంకరయ్య, మండల వైద్యాధికారి భరత్ రాథోడ్‌లు గర్భిణుల ఇంటికి వెళ్లి న్యూట్రిషన్ కిట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఏఈ విక్రమ్, సూపర్‌వైజర్ సరోజన, ఏఎస్ఎం మరియ రాణి పాల్గొన్నారు.

మోత్కూరు : మండలంలోని పలు గ్రామాల్లో సోమవారం గర్భిణులకు న్యూట్రిషన్ కిట్లు పంపిణీ చేశారు. మున్సిపల్ కేంద్రంలోని ఇందిరానగర్‌లో గర్భిణి కె.శిరీషకు మండల స్పెషల్ ఆఫీసర్ పి.యాదయ్య, గడి బజార్‌లో గర్భిణీ ఎలగందుల ప్రియాంకకు తహసీల్దార్ డి.రాంప్రసాద్, బుజిలాపురం గ్రామానికి చెందిన రావులకొల్లు రేణుకకు ఎంపీడీఓ బాలాజీ, ఆరెగూడెంలో డాక్టర్ హేమంత్‌కుమార్, అన్నెపువాడలో డాక్టర్ అమరావతి న్యూట్రిషన్ కిట్లు పంపిణీ చేశారు.

ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు



భువనగిరిటౌన్ : కేక్ కట్ చేస్తున్న మాజీ మంత్రి, మాజీ ఎమ్మెల్యేలు, బీఆర్ఎస్ నాయకులు

భువనగిరి/భువనగిరి టౌన్ : పట్టణ కేంద్రంలో బీఆర్ఎస్ పట్టణ, మండల కమిటీల ఆధ్వర్యంలో మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. పార్టీ జిల్లా కార్యాలయంలో ఆయుష్ హోమం నిర్వహించారు. జిల్లా కేంద్ర ఆస్పత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. కలెక్టరేట్ ఎదుట నిర్వహించిన మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకల్లో మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి హాజరై కేక్ కట్ చేశారు. ఆయా కార్యక్రమాల్లో పార్టీ జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు పైళ్ల శేఖర్‌రెడ్డి, గొంగిడి సునీత, బూడిద భిక్షమయ్యగౌడ్, మాజీ జెడ్పీ చైర్మన్ సందీప్‌రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చింతల వెంకటేశ్వర్లురెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ జడల అమరేందర్, నాయకులు కోల్పుల అమరేందర్, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆంజనేయులు, మాజీ వైస్ చైర్మన్ కిష్టయ్య, పార్టీ పట్టణ, మండల కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు ఏవీ కిరణ్‌కుమార్, జనగాం పాండు, రచ్చ శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు కిష్టయ్య, లక్ష్మీనారాయణ, అబ్బగాని వెంకట్, ఆజీమొద్దీన్, పాండు, రాజు, సైదులు, ఎడ్ల సత్తిరెడ్డి, సుధాకర్, ర్యాకల శ్రీనివాస్, సుభాష్, సయ్యద్ అమేర్ ఓం ప్రకాష్, నాయకులు అతికం లక్ష్మీనారాయణ, సురపల్లి రమేష్, అబ్బగాని వెంకటేష్ పాల్గొన్నారు. చీమలకొండూర్‌లో బీఆర్ఎస్ యువజన విభాగం మండల నాయకులు గాజుల నవీన్ ఆధ్వర్యంలో నిర్వహించిన మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్యగౌడ్, రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్లురెడ్డి పాల్గొని మొక్కలు నాటారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీ చైర్మన్ సందీప్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. తాజ్‌పూర్‌లో పార్టీ జిల్లా నాయకుడు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ ఆధ్వర్యంలో జ్యూట్ బ్యాగులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ సంతోష, రమేష్, బాలరాజు,సందీప్, అరుణ్, నరేష్, నాగరాజు, బాలయ్య పాల్గొన్నారు.

రామన్నపేట : రామన్నపేట, సిరిపురం గ్రామాల్లో సోమవారం మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో పార్టీ మండల అధ్యక్షుడు పోచబోయిన మల్లేశం, నాయకులు బందెల రాములు, కమ్మంపాటి శ్రీనివాస్, బొక్క మాధవరెడ్డి, బద్దుల ఉమారమేష్, బత్తుల వెంకటేశం, కూనూరు ముత్తయ్య, సాల్వేరు అశోక్, వేమవరం సుధీర్‌బాబు, బాలగోని నర్సింహ, ఎండీ ఆమేర్, రేఖ యాదయ్య, యాదయ్య, చాంద్,జాడ సంతోష్, మల్లేశం, గర్దాసు విక్రం, అశోక్, గుండాల రాంబాబు పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలో సోమవారం బీఆర్ఎస్ ఆధ్వర్యంలో మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మాద్గుల ప్రభాకర్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ కోట పుష్పలత మల్లారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ పాక వెంకటేశ్, కందాడి భూపాల్‌రెడ్డి, బాత్క లింగస్వామి, పాటి సుధాకర్‌రెడ్డి, సీత వెంకటేశం, చిల్వేరు బాలనర్సింహ, గునిగంటి మల్లేశ్, నాయకులు పాల్గొన్నారు.

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంలో మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలను సోమవారం బీఆర్ఎస్ యూత్ రాష్ట్ర కార్యదర్శి నేవూరి ధర్మేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పొన్నబోయిన రమేష్, పట్టణ అధ్యక్షుడు జంగ శ్రీను, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్లు టి.మేఘారెడ్డి, చిప్పలపల్లి మహేంద్రనాథ్, కె.యాకూబ్‌రెడ్డి, మదర్ డెయిరీ డైరెక్టర్ రచ్చ లక్ష్మీనర్సింహారెడ్డి, కె.ప్రభాకర్‌రెడ్డి, చాగోని సత్యం, గజ్జి మల్లేష్, సోంమలు పాల్గొన్నారు.

సంస్థాన్ నారాయణపురం: మండల కేంద్రంలో మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు నర్రి నర్సింహ, అందోజు శంకరాచారి, తెలంగాణ భిక్షం, రాచకొండ గిరి, లారీ భిక్షం, యాదవరెడ్డి పాల్గొన్నారు.

ఆలేరురూరల్ : ఆలేరు పట్టణ కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం మాజీ సీఎం జన్మదిన వేడుకలను నిర్వహించారు. మాజీ డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మొరిగాడి వెంకటేష్, ఏసీరెడ్డి మహేందర్‌రెడ్డి, కొలుపుల హరినాథ్, పత్తి వెంకటేష్, జెల్లి నర్సింహులు, రమణారెడ్డి, గంగుల శ్రీనివాస్, అంజయ్య, దయ్యాల సంపత్, కుండె సంపత్, కూళ్ల సిద్దులు పాల్గొన్నారు.



యాదగిరిగుట్ట : కేక్ కట్ చేసి మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డికి తినిపిస్తున్న మాజీ ఎమ్మెల్యే సునీత



చౌటుప్పల్ : పైలాన్‌పార్క్‌లో కేక్ కట్ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి

గుండాల : మండలవ్యాప్తంగా బీఆర్ఎస్ ఆధ్వర్యంలో సోమవారం మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు ఎండీ. ఖలీల్, బి.సోవిరెడ్డి, ఎం.రామకృష్ణారెడ్డి, బి.సుధాకర్, జి.శ్రీనివాస్, రాంమల్లు, కిష్టయ్య, రంజిత్‌రెడ్డి, చెన్నారెడ్డి, దయాకర్, శ్రీనివాస్, రాజు, బాల్‌రెడ్డి పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట రూరల్: మండల వ్యాప్తంగా బీఆర్ఎస్ ఆధ్వర్యంలో సోమవారం మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో చంద్రగాని జహంగీర్ గౌడ్, రేపాక స్వామి, అచ్చిన క్రిష్ణ స్వామి, బొట్టు రాజు గౌడ్, రేపాక మహేందర్, అనిల్ గౌడ్, చిన్నం మల్లయ్య, సిద్దులు, శేఖర్, దశరథ, బీరయ్య పాల్గొన్నారు.

డ్రోన్‌తో కేసీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు

మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు యాదగిరిగుట్ట మండలం చిన్నకందుకూరు గ్రామానికి చెందిన దొడ్డి వినయ్ అనే యువకుడు వినూత్నంగా పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. డ్రోన్‌కు కేసీఆర్ ఫ్లెక్సీ కట్టి, డ్రోన్‌ను ఎగురవేసి శుభాకాంక్షలు తెలియజేశారు. కేసీఆర్ అంటే తనకు అభిమానం అని, అందుకే వినూత్నంగా బర్త్‌డే విషెష్ తెలియజేశానని చెప్పాడు. డిగ్రీ పూర్తిచేసిన వినయ్.. గ్రామంలోని వ్యవసాయ పొలాలకు డ్రోన్ ద్వారా మందులను పిచికారీ చేస్తుంటాడు.



చిన్నకందుకూరులో డ్రోన్ ద్వారా కేసీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్న వినయ్

బొమ్మలరామారం : మండల వ్యాప్తంగా మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోలగొని వెంకటేష్ గౌడ్, మాజీ ఎంపీపీ చిమ్ముల సుధీర్ రెడ్డి, నాయకులు మచ్చ శ్రీనివాస్ గౌడ్, గొడుగు చంద్రమౌళి, రాగుల బల్‌రామ్, కట్టా శ్రీకాంత్ గౌడ్, పెద్దిరెడ్డి మల్లా రెడ్డి, బోనంకూర మల్లేష్, జూపల్లి భరత్ కుమార్, కుక్కదువ్వ ఉపేందర్ పాల్గొన్నారు.

రాజాపేట : మండలవ్యాప్తంగా బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు తిరుమలేష్, వెంకట్‌రాంరెడ్డి, భాస్కర్ రెడ్డి, భాస్కర్ గౌడ్, జశ్వంత్, సంతోష్ గౌడ్, రాజు, రమేష్, హరినాథ్, వీరేషం, రాములు నాయక్, ఉప్పలయ్య గౌడ్, నాగరాజు, లింగం పాల్గొన్నారు.

బీబీనగర్: మండల కేంద్రంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో సోమవారం కేసీఆర్ జన్మదిన వేడుకలను నిర్వహించారు. కార్యక్రమంలో జైపాల్‌రెడ్డి, శ్రీనివాస్, సుదర్శన్‌రెడ్డి, గణేష్‌యాదవ్, గణేష్‌రెడ్డి, లక్ష్మీనారాయణ, మహిపాల్‌రెడ్డి, జంగయ్య పాల్గొన్నారు.

వలిగొండ : మండల కేంద్రంలో బీఆర్ఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో సోమవారం మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. కంచెనపెల్లిలోని శ్రీ కాశీవిశ్వనాథ ఆలయంలో బీఆర్ఎస్ నాయకులు అభిషేకం చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో తుమ్మల వెంకట్ రెడ్డి, పైళ్ల భీమార్జున్ రెడ్డి, పలుసం రమేష్, పసుమటి మహేష్, నరేందర్ రెడ్డి, మద్దెల మంజుల, దేగల పాండరి, ఎండీ అఫ్రోజ్, ఆయిటిపాముల సత్యనారాయణ, కొండూరు వెంకన్న పాల్గొన్నారు.

అడ్డగూడూరు : మండల కేంద్రంలో మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎంపీపీ దర్శనాల అంజయ్య, మాజీ మార్కెట్ చైర్మన్ చిప్పలపల్లి మహేంద్రనాథ్, పొన్నాల వెంకటేశ్వర్లు, సత్యం గౌడ్, శ్రీరాముల అయోధ్య, పూలపంల్లి జానార్ధన్ రెడ్డి,బైరెడ్డి నర్సిరెడ్డి, కడారి సైదులు, కురాకుల యాదగిరి పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో సోమవారం సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బీసు చందర్ గౌడ్, యాస ఇంద్రారెడ్డి, భాషబోయిన ఉప్పలయ్య యాదవ్, కోరె భిక్షపతి, యాస కవిత, అరుణ, బీసు ధనలక్ష్మి, కోరె వెంకన్న, రాజు, పర్వతాలు, మల్లిఖార్జున్, లింగయ్య, గడ్డం సతీష్ పాల్గొన్నారు.

మోటకొండూర్: మండల వ్యాప్తంగా మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఎగ్గిడి కృష్ణ, బీస కృష్ణంరాజు, అనంతుల జంగారెడ్డి, బొట్ల నర్సింహ్మ, గణేష్, వెంకటేష్, మధు ఉన్నారు.

కేసీఆర్ దీక్షతోనే తెలంగాణ ఏర్పాటు

చౌటుప్పల్ : కేసీఆర్ దీక్షతోనే తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైందని మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక పైలాన్‌పార్క్‌లో జరిగిన వేడుకల్లో ఆయన పాల్గొని కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ బుచ్చిరెడ్డి, నిరంజన్, మాధవరెడ్డి, గుండెబోయిన వెంకటేష్, మల్లేష్, మల్లేష్ పాల్గొన్నారు.



మోత్కూరు : కేక్ తినిపించుకుంటున్న నాయకులు



భువనగిరి : రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి

ప్రయాణికులపై చేయి చేసుకున్న కండక్టర్



బాధిత ప్రయాణికులు

మోత్కూరు: ఆర్టీసీ బస్సులో ప్రయాణిస్తున్న మహిళా ప్రయాణికురాలితో పాటు ఆమె కుమార్తెపై కండక్టర్ చేయి చేసుకుంది. బాధితురాలు తెలిపిన వివరాల ప్రకారం.. మోత్కూరు పట్టణానికి చెందిన గౌలుసుల సైదమ్మ సోమవారం ఉదయం తన తల్లి ఆలకుంట్ల లక్ష్మిని బీబీనగర్ ఎయిమ్స్ ఆస్పత్రికి తీసుకెళ్లేందుకు హైదరాబాద్‌కు వెళ్తున్న యాదగిరిగుట్ట డిపోకు చెందిన ఆర్టీసీ బస్సులో ఎక్కారు. ఆధార్ కార్డు చూపించి బీబీనగర్ ఎయిమ్స్ ఆస్పత్రికి వరకు టికెట్ తీసుకొని అక్కడ దిగారు. తిరుగు ప్రయాణంలో వీరు భువనగిరి బస్టాండ్‌కు వెళ్లి మళ్లీ అదే బస్సు ఎక్కారు. పనకబండ, కూరెళ్ల, పల్లెర్ల మీదుగా మోత్కూరుకు వెళ్లే సరికి ఆలస్యమవుతుందని అనుకుని ఆత్మకూరు(ఎం) వరకు టిక్కెట్ ఇవ్వాలని సైదమ్మ కండక్టర్‌ను కోరగా.. ఈ బస్సు నేరుగా మోత్కూరుకు వెళ్తుందని చెప్పి వారిద్దరికి మోత్కూరు వరకు టిక్కెట్లు కొట్టింది. ఆత్మకూరు(ఎం)లో సైదమ్మ, ఆమె తల్లి లక్ష్మి బస్సు దిగుతుండగా.. కండక్టర్ వారిని దూషిస్తూ తన చేతిలో ఉన్న టిక్కెట్ మిషన్‌తో సైదమ్మ కుడి చేతిపై కొట్టడంతో మణికట్టు వద్ద గాయమైంది. సైదమ్మ చెంపపై కండక్టర్ చేయి చేసుకుంది. కాగా ఆత్మకూరు(ఎం)లో తల్లితో పాటు దిగిన సైదమ్మ మోత్కూరుకు చేరుకుంది. బస్సు కూరెళ్ల మీదుగా పనకబండ రూట్‌లో మోత్కూరుకు వస్తుండగా సైదమ్మ బస్సు ఆపి తనను ఎందుకు కొట్టావని కండక్టర్‌ను అడిగింది. దీంతో ఇరువురి మధ్య వాగ్వాదం జరిగింది. ప్రయాణికురాలు సైదమ్మ, కండక్టర్ మాధవి స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఒకరిపైఒకరు ఫిర్యాదు చేసుకున్నారు.

సంక్షిప్త సమాచారం

పోలీసుల తనిఖీలు

భువనగిరిటౌన్ : జిల్లా కేంద్రంలోని జగదేవ్‌పూర్ చౌరస్తాలో పట్టణ పోలీసులు సోమవారం విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. తనిఖీల్లో ఇన్‌స్పెక్టర్ సురుష్‌కుమార్, ఎస్ఐ లక్ష్మీనారాయణ ఉన్నారు.

విధులకు ఆటంకం కలిగించిన వ్యక్తిపై కేసు నమోదు

బొమ్మలరామారం : పోలీస్ విధులకు ఆటంకం కలిగించిన వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ శ్రీశైలం తెలిపారు. వివరాల ప్రకారం.. మండలంలోని మాచన్‌పల్లి గ్రామానికి చెందిన పులిమామిడి శ్రీకాంత్ చారి ఆదివారం రాత్రి మద్యం తాగి సేవించి ఇంట్లో కుటుంబ సభ్యులను దుర్భాషలాడుతు వీరంగం చేశాడు.ఇరుగు పొరుగు వారు 100కు డయల్ చేసి సమాచారం అందించడంతో పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని మద్యం మత్తులో ఉన్న శ్రీకాంత్ చారి అదుపులోకి తీసుకునేందుకు ప్రయత్నించారు. పోలీసులను సైతం దుర్భాషలాడుతూ వారిపై రాయితో దాడికి యత్నించాడు. ఈ క్రమంలో రాయి పోలీస్ పెట్రోలింగ్ వాహనంపై పడి వెనుకవైపు అద్దంతో పాటు కొంత భాగం ధ్వంసమైంది. విధులకు ఆటకం పరిచి దాడికి యత్నించిన శ్రీకాంత్ చారిపై కేసు నమోదు చేసి కోర్టుకు రిమాండ్ చేసినట్లు పోలీసులు తెలిపారు.

ప్రభుత్వ ఆస్పత్రి పరిశీలన

వలిగొండ : మండలకేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రిని సోమవారం డీవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు కవిడే సురేష్ పరిశీలించారు. రోగుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ద్యానబోయిన యాదగిరి, బండమీది సుందరయ్య,ఆకుల రాజు, లింగస్వామి, నల్లగంటి మల్లేష్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ మహిళా విభాగం మండల, పట్టణ అధ్యక్షులుగా దీప, అనిత

ఆలేరురూరల్ : మండలంలోని కొల్లూరు గ్రామానికి చెందిన గ్యాదపాక దీపను కాంగ్రెస్ మహిళా విభాగం మండల అధ్యక్షురాలిగా, పట్టణ అధ్యక్షురాలిగా పామ అనితను నియమిస్తూ సోమవారం కాంగ్రెస్ మమిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు సునీతరావు, జిల్లా అధ్యక్షురాలు నీలం పద్మ నియామకపత్రం అందజేశారు.

ఆర్థికసాయం అందజేత


మోత్కూరు : మండలం పాటిమట్ల గ్రామానికి చెందిన కురుమేటి శ్రీను కుమారుడు నవీన్ పారామెకడిల్ చదివేందుకు ఎగమాటి రాంరెడ్డి చేయూతనిచ్చి సోమవారం రూ.35 వేల ఆర్థిక సాయం అందజేశారు. కష్టపడి చదువుకుని ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు.

బస్సులు ఆపాలని వినతి

మోత్కూరు : మోత్కూరు మండలం పాటిమట్ల గ్రామంలో తొర్రూరు డిపోకు చెందిన ఆర్టీసీ బస్సులు ఆపాలని కోరుతూ పాటిమట్ల గ్రామానికి చెందిన రాష్ట్ర చేనేత కార్మిక సంఘం అధ్యక్షుడు వనం శాంతికుమార్, మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు సోమవారం హైదరాబాద్‌లో రోడ్డు రవాణా సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ సజ్జనార్‌కు వినతి పత్రం అందజేశారు. తిరుమలగిరి నుంచి పాటిమట్ల మీదుగా మోత్కూరు వరకు షటిల్ బస్సు నడిపించాలని కోరారు. తొర్రూరు డిపో బస్సులు ఆపకపోవడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వినతి పత్రంలో పేర్కొన్నారు.

సమగ్ర సస్య రక్షణ పద్ధతులతో అధిక దిగుబడి

భువనగిరి : సమగ్ర సస్య రక్షణ పద్ధతులతో అధిక దిగుబడి సాధించొచ్చని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ విశ్వవిద్యాలయంలోని వ్యవసాయ కళాశాల విద్యార్థులు అన్నారు. మండలంలోని బొమ్మాయిపల్లి గ్రామాన్ని సోమవారం సందర్శించారు. గ్రామంలో సహజ వనరులు వాటి వినియోగం, మౌలిక సదుపాయాలు, పంటలు పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం గ్రామ పటం వేసి గ్రామంలో జరగాల్సిన అభివృద్ధి, వివిధ నేలలు, పంటలు గురించి వివరించారు. కార్యక్రమంలో ఏరువాక కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ అనిల్‌కుమార్, విద్యార్థులు శ్రావణి, అంజలి, శిరీష, సుజాత, శ్రీలత, మాజీ కౌన్సిలర్ వేణుగోపాల్‌రెడ్డి, గ్రామ అభ్యుదయ రైతులు బుచ్చిరెడ్డి, వెంకట్‌రెడ్డి, నర్సింహా రెడ్డి, సంతోష, మొయినోద్దీన్, స్వామి, జగన్మోహన్, బాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



అవగాహన కల్పిస్తున్న విద్యార్థులు